# శాంతి

# SANTI

విశ్వమానవ సాభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

March / మార్చి -2026

ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేధ్ధవ్యం శరవత్ తన్మయోభవేత్

ఏకం సత్ విప్రా బహుధా వదంతి
ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.
- ఋగ్వేద సంహిత

# శాంతి
# SANTI

**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

VoL./ సంపుటి : **101** March / మార్చి **-2026** No./ సంచిక : **3**

| వ.నెం. | విషయసూచిక | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన | 2 |
| 2. | ధ్యానము | 2,3 |
| 3. | శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ | 4 |
| 4. | శాంతిప్రార్థన | 9 |
| 5. | లోకశాంతి ప్రార్థన | 11 |
| 6. | ఆనందరామాయణము | 12 |
| 7. | ఏకజీవ వాదము - దృష్టి-సృష్టి వాదము | 17 |
| 8. | సర్వ వేదాంత సిద్ధాంత సారసంగ్రహం | 21 |
| 9. | వార్తలు - కార్యక్రమములు | 24 |
| 10. | విరాళములు | 25 |

**ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులుకాని, సంపాదకులు కారు.**

జీవిత సభ్యత్వం రూ. **1000/-** లు సాలుసరి రూ. **100/-**



# ప్రార్థన
## విష్ణుపంజరస్తోత్రము

**శ్లో॥ నమస్తే శితికణ్ఠాయ నీలగ్రీవాయ వేధసే ।**
**నమో శోచిషేయాస్తు నమస్తే ఉపవాసినే ॥**

**తా॥** విషమును కంఠమున ధరించినవానికి నీలకంఠునకు బ్రహ్మకు నమస్కారము. ఉపవసించువానికి నమస్కారము.

**శ్లో॥ నమస్తే మీఢుషే అస్తు నమస్తే గదినే హర! ।**
**నమస్తే విశ్వతనవే వృషాయ వృషరూపిణే ॥**

**తా॥** ఆలోచించు సమర్థునకు నమస్కారము. గదాధారి హరునకు నమస్కారము. విశ్వశరీరునకు నమస్కారము. వృషరూపమును ధరించిన ధర్మునికి నమస్కారము.

**శ్లో॥ అమూర్తాయ చ దేవాయ నమస్తేస్తు పినాకినే ।**
**నమః కుబ్జాయ కూపాయ శివాయ శివరూపిణే ॥**

**తా॥** ఆకారము లేని దేవునకు పినాకధారికి నమస్కారము. కుబ్జునికి కూపవాసికి మంగళరూపునికి నమస్కారము.

**శ్లో॥ నమస్తుష్టాయ తుండాయ నమస్తుష్టి తుటాయచ ।**
**నమశ్శివాయ శాన్తాయ గిరీశాయ చ తే నమః ॥**

**తా॥** సంతుష్టునకు సుఖస్వరూపునకు దుష్టులను హింసించువానికి నమస్కారము. శివునకు శాంతునకు పర్వతవాసికి నమస్కారము.

# ధ్యానము

**శ్లో॥ అమాత్రోఽనంతమాత్రశ్చ ద్వైతస్యోపశమశ్శివః ।**
**ఓంకారో విదితో యేన స మున్నిర్నేతరో జనః ॥**

**ఇది గౌడపాదీయకారికా సహితమాండూక్యోపనిషది ప్రథమమాగమ ప్రకరణమ్**

**తా॥** మాత్రలు లేనిది, అనంతమైన మాత్ర గలది, ద్వైతము (భేదము) చల్లారినది, మంగళప్రదము అగు ఓంకారము ఎవ్వానిచే తెలియబడినదో, అట్టివాడు ముని. ఇతరుడగు జనుడు ముని కాడు.

గౌడపాదియకారికలతో కూడిన మాండూక్యోపనిషత్తు యొక్క మొదటి ఆగమ ప్రకరణము ముగిసినది.

**శ్లో॥ అమాత్రః తురీయః ఓంకారః। మీయతే అనయా ఇతి మాత్రా పరిచ్ఛిత్తిః।**
**సా అనంతా యస్య సః అనంతమాత్రః। న ఏతావత్త్వమ్ ।**

**అస్య పరిచ్ఛేత్తుం శక్యతే ఇది అర్థః। సర్వద్వైతోపశమత్వాద్ ఏవ శివః। ఓంకారో యథావ్యాఖ్యాతో విదితోయేన సః పరమార్థతత్త్వస్య మననాత్ మునిః। న ఇతరో జనః శాస్త్రవిద్ అపి ఇతి అర్థః।**

**ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యస్య గోవింద భగవత్పూజ్యపాద శిష్యస్య శ్రీమచ్ఛంకరభగవతః కృతౌ మాండూక్యోపనిషదః గౌడపాదీయకారికాణాం చ భాష్యే ప్రతమమాగమ ప్రకరణమ్॥**

**తా॥** తురీయమగు ఓంకారము మాత్రలు లేనిది. దీనితో కొలవబడుతుంది అనే వ్యుత్పత్తిచే మాత్ర అనగా పరిచ్ఛేదము (సీమ, హద్దు). అది దేనికి అనంతమో (అనగా హద్దు లేనిది), ఆ ఓంకారము అనంతమాత్రము. ఈ తురీయ–ఓంకారము ఇంతవరకు గలదు అని దీని సీమను కొలుచుటకు శక్యము కాదు అని యర్థము. పైన వివరించబడిన ప్రకారముగా ఓంకారమును ఎవడైతే సాక్షాత్కరించుకుంటాడో, అట్టివాడు పరమార్థమైన ఆత్మతత్త్వమును మననము చేయువాడు గనుక ముని యగును. ఇతరుడైన జనుడు శాస్త్రములను తెలిసిన వాడే ఐనా, ముని కాడు అని యర్థము.

మాండూక్యోపనిషత్తు–గౌడపాదీయ కారికలకు, శ్రీశంకర భగవత్పాదుల భాష్యమునకు స్వామి తత్త్వవిదానంద సరస్వతి రచించిన తత్త్వప్రకాశికాటీక యందు ఆగమప్రకరణము ముగిసినది.

అజ్ఞానులకు వెలుగుచూపండి. విద్యావంతులకు మరింత వెలుగు చూపండి. ఆధునిక విద్య పెంచే అహంకారానికి అంతులేకుండా పోతుంది.

శీల సంపదను వృద్ధిచేసి, మనోబలాన్ని పెంపొందించి బుద్ధిని వికసింపజేసి, స్వశక్తిలో విశ్వాసాన్ని పెంచే విద్యే మనకు కావలసింది.

సద్గుణాలను, సేవాతత్పరతను పెంపొందించి, సింహసదృశమైన ధైర్యాన్నిచ్చి మనల్ని జీవన పోరాటానికి సిద్ధం చేయని విద్య నిరర్థకం కాదా?

ఏకాగ్రత పెంపొందే కొద్దీ ఎక్కువ విజ్ఞానాన్ని ఆర్జించవచ్చు. ఎందుకంటే ఏకాగ్రతే జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం.

**–స్వామి వివేకానంద**



# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

*మూలం : స్వామిఓంకార్* *అనువాదం : బొప్పన అరుణాదేవి*

(గత సంచిక తరువాయి) **అధ్యాయం - 68**

## శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

### మహామండలేశ్వరులు స్వామి శివానంద మహరాజ్ గారి మహా సమాధి

భౌతికంగా వారు కనుమరుగు అయిపోయినా, గొప్ప ఆత్మజ్ఞానసంపన్నులయిన స్వామి శివానంద మహరాజ్ వంటి వారికి మరణం లేదు. భౌతికంగా జీవించి ఉన్న స్వార్థపరులు ఈ ప్రపంచంలో మరణించిన వారితో సమానమే అవుతారు. స్వామీజీ వంటి నిస్వార్థపరులు ఎల్లప్పుడూ జీవించే ఉంటారు. ఇంతకు ముందు కంటే ఇప్పుడు ఇంకా ఎక్కువగా వారు ఉంటారు. భౌతికంగా లేకపోయినా వారు విశ్వవ్యాప్తంగా పరివేష్టించి ఉంటారు. నిజానికి మనము సాధువులము, యోగులము అయినప్పటికీ ఒకవైపు మానవతా దృక్పథము ఉంటుంది. ఎప్పుడూ హృదయము ప్రేమతో నిండి ఉంటుంది. స్వామి శివానంద గారి నిర్వాణవార్త అందగానే మాకు దిగ్భ్రాంతిని, విచారాన్ని కలిగించింది. ఆశ్రమవాసులందరికి ఈ వార్త ఆశనిపాతంగా అనిపించింది.

నేను ఈ విచారకరమయిన వార్త వినగానే కళ్ళు మూసుకొని స్వామీజీ రూపాన్ని దర్శించడానికి, ఆయన సన్నిధిని అనుభూతి చెందటానికి ప్రయత్నించాను. వారి ఆలోచనలు నాలో మెదలగానే సేవ, ప్రేమ, దయ మూర్తీభవించిన గొప్ప ఆత్మశక్తి నాలో ప్రవేశించి నాకు సౌకర్యాన్ని, ధైర్యాన్ని, ఆనందాన్ని, ఉత్తేజాన్ని కలిగించింది. స్వామీజీ నా పట్ల చూపించిన ప్రేమ ఇంతకు ముందుకంటే మరింతగా పెరిగినట్లు అనుభూతి చెందాను. ఆయన ఉనికిని ఇప్పుడు, ఇక్కడే నేను అనుభవించటము నిజంగా ఎంతో అదృష్టంగా భావించాను. ఎలాంటి బాధనయినా, క్రుంగుబాటు నయినా అధిగమించడానికి ఇదే సరయిన మార్గము.

స్వామీజీ, నేను ఇద్దరము వేరు వేరు కాదు. ఇద్దరము ఒక్కటే. మా ఇద్దరికి దాదాపు నలభై సంవత్సరాల అనుబంధము ఉంది. స్వామీజీ నా పట్ల చూపించిన ప్రేమానురాగాలను మీకు నేను పరిమితమయిన మాటల్లో వివరించలేను. ఆయన ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన 'దివ్య జీవన సంఘాన్ని' స్థాపించక పూర్వమే మా శాంతి ఆశ్రమానికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించారు. మా శాంతి ఆశ్రమములోని ఒక చిన్న కుటీరములో స్వామీజీ ధ్యానము తపస్సు చేసుకునేవారు. అది నా కళ్ళ

ముందు ఇప్పటికీ కదలాడుతూనే ఉంది. ఆయన గ్రంథ పఠనం బాగా చేసేవారు.ఆయనకి వేదాంత పఠనం, శాస్త్ర అధ్యయనం పట్ల చాలా ఆసక్తి ఉండేది. ఆయనకి బాధా వేదాంతము అంటే చాలా ఇష్టము. నేను అమెరికాలో ఉండగా స్వామీజీ పంపిన సందేశం నాకు ఇంకా గుర్తుంది. ఆయన కళ్ళుమూసుకుని గాఢమయిన ధ్యానంలో లీనమపటం నా కళ్ళముందు మెదలుతోంది. ఆశ్రమంలో ఆయన తన శిష్యులు స్వామి పరమానందజీ, స్వామి ఆత్మానందజీ మరియు స్వామి స్వరూపానందజీతో కలిసి చాలా నెలలు ఉండేవారు. శాంతి ఆశ్రమంలో వారున్న దినాలు గుర్తువస్తే చాలా సంతోషంగా ఉంటుంది.

మేము లక్ష్మీనారాయణపురం రాణీసాహెబా గారి భవంతిలో అద్భుతమయిన సత్సంగము జరిపాము. భజనలు, సంకీర్తనలు ఉత్తేజభరితమయిన సందేశాలు చేశాము. రాణి సాహెబా గారు శాంతి ఆశ్రమానికి విరాళముతో పాటుగా స్వామీజీకి కూడా దక్షిణలు ఇచ్చారు. వెంటనే స్వామీజీ దానిని కూడా శాంతి ఆశ్రమానికే ఇచ్చివేశారు. వారు ఎంతో దయాగుణము కలవారు.

మమ్మల్ని తరుచుగా మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ లక్కరాజు సుబ్బారావు ఇంకా కొందరు జమిందారులు, ఆశ్రమభక్తులు వారింటికి సత్సంగాలకి తీసుకు వెళు తుండేవారు. స్వామీజీ అక్కడ ఎంతో అద్భుతంగా, ఉత్తేజభరితమయిన భజనలు మధురమయిన కంఠంతో గానం చేసేవారు. సుశీలాదేవి పట్ల స్వామీజీకి ఉన్న గొప్ప ప్రేమ, ఆరాధన, పూజ్యభావము గురించి వర్ణించి చెప్పటం సాధ్యం కాదు. వారిద్దరికి ఒకరి పట్ల ఒకరికి ఉన్న పూజ్యభావన వలన వారిద్దరూ గంటల తరబడి ఆధ్యాత్మిక విషయాల గురించి చర్చించుకుని ఒకరి మనోభావాలు మరొకరు పంచుకునేవారు. ఇప్పుడు సుశీలాదేవి జీవించి లేదు. అలాగే స్వామీజీ కూడా భౌతిక దేహాన్ని చాలించారు. నిజానికి వారిద్దరూ మరణించారా? వేయిసార్లు, చెప్పవలసి వచ్చినా సరే 'లేదు' అనే చెప్పాల్సి వస్తుంది. వారి గొప్ప దయాగుణము, సేవాతత్పరత, ప్రేమ స్వభావము వారిని ఆశ్రమవాసులందరి హృదయాల్లో సజీవంగా నిల్చి ఉంచాయి. ఇంతకు ముందు కంటే ఎక్కువగా అని చెప్పాలి. వారి యొక్క ఉనికిని అనుభూతి చెందగల్గటం వల్లనే మేమందరము మామా బాధ్యతలను, పనులను చక్కగా నెరవేర్చగలుగుతున్నాము. వారిని ఆదర్శంగా భావిస్తూ మా జీవితాల్లో చిన్నా, పెద్దా పనులు నిర్వర్తించగలుగుతున్నాము. వారి జీవితాలు ఆదర్శవంతమయినవి. నిస్వార్థపూరితమయిన పవిత్రమయిన ఆత్మస్వరూపులు, వారు మానవాళి శ్రేయస్సు కోరి తమ కోసం కాకుండా ఇతరులను సేవించడానికే జీవించారు.



ఇక ఇప్పుడు నా వ్యక్తిగత అనుభవాల గురించి, స్వామీజీతో నేను ఎంతో దగ్గరిగా, అనుబంధం కల్గి, పొందిన దివ్యానుభూతుల గురించి మీకు వివరించాలను కుంటున్నాను. చాలా సంవత్సరాల క్రితం నేను. సుశీలాదేవి హిమాలయాలను దర్శించడానికి వెళ్ళాము. అప్పుడు స్వామీజీ స్వర్గాశ్రమములో నివసించేవారు. దానికి ఎదురుగా దివ్యజీవన సంఘము పవిత్రమయిన గంగామాత నది ఒడ్డున ఉంది ఆ ఆశ్రమము. స్వామీజీ అప్పుడు మా పట్ల చూపించిన ప్రేమానురాగాలు, వారు మా పట్ల తీసుకున్న శ్రద్ధ మీకు నేను మాటల్లో ఏ విధంగా వివరించి చెప్పగలను? అవన్నీ మా హృదయంలో శాశ్వతంగా సంతోషకరమైన జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందులో ఒక పవిత్రమయిన సన్నివేశాన్ని ఎంతో సంతోషంతో నేను గుర్తు చేసుకుంటాను. స్వర్గాశ్రమంలోని ఒక పెద్ద సమావేశ మందిరంలో స్వామీజీ మా గురించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అది ఏమీ పట్టణము కాదు, అనేకమంది ప్రజలను అక్కడికి రప్పించడానికి. కాని అది చాలా పెద్ద, గొప్ప ఆశ్రమము. సాధువులు, మహాత్ములు, స్వామీజీలు మరియు యోగులు అన్ని సంప్రదాయాలకు చెందినవారు, అన్ని తరగతులకు చెందిన వారు అక్కడ సమావేశమయ్యారు. నేనింకా తన్మయత్వంతో ఆ సమావేశంలో హాజరయిన మహాత్ములను దర్శించగల్గుతున్నాను. స్వామీజీ మా ఇద్దరిని వారికి పరిచయం చేస్తూ, వారి పవిత్రమయిన హృదయాలను ఉత్తేజితపరుస్తూ, వారి అంతర్యం స్పందించే విధంగా మా గురించి చెప్పారు. తోటపల్లి కొండల్లోని శాంతి ఆశ్రమంలో వారు ఎంత సంతోషంగా నివసించారో, వారి అనుభవాలన్నింటిని వివరించారు. తర్వాత మేము మా సందేశాలను వినిపించాము. స్వామీజీకి హృదయపూర్వకంగా గౌరవ అభినందనాలు తెలియపరిచాము.

ఈ రోజుకి కూడా ఆనాటి సమావేశంలో ఎన్నుకోబడిన సాధు మహాత్ముల సమూహాన్ని తలుచుకుంటే నా హృదయం ఆనందంతో, తన్మయత్వంతో పొంగిపోతుంది. అది భూమి మీద జరిగిన సత్సంగంలాగా కాక స్వర్గంలో దేవి దేవతల యొక్క సమావేశంలాగా నాకు భావన కల్గుతోంది. ఈ సత్సంగము స్వర్గాశ్రమములో భగవంతుని ఆవాసంలో, పవిత్రమయిన గంగానది ఒడ్డున, మహామండలేశ్వరులు, పరమపూజ్య శ్రీశ్రీశ్రీ శివనందమహరాజుగారి పర్యవేక్షణలో జరిగింది.ఆయన సాక్షాత్తు శివ స్వరూపులు. దేవతా స్వరూపులు. అలాంటప్పుడు ఆ సమావేశం అలా కాకుండా ఇంకొక విధంగా ఎలా ఉంటుంది? అది ఒక ఆధ్యాత్మిక పండగ వాతావరణాన్ని సృష్టించింది.

తర్వాత చాలా సంవత్సరాలకు మళ్ళీ స్వామీజీ సంపూర్ణమయిన బాధ్యత వహించి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో మేము ఋషికేశిని

సందర్శించాము. ఇంకా అనేకమంది ఆశ్రమ సభ్యులు, ఈసారి నాతో పాటు కుమారి మోతీ, జ్ఞానేశ్వరీ, ఇంకా అనేకమంది ఆశ్రమ సభ్యులు అలాగే గురుకుల విద్యార్థులు ఉన్నారు. ఆ సమయంలో స్వామీజీ ఆరోగ్యం అంతగా బాగుండలేదు. అయినా వారు మా పట్ల పగలు, రాత్రి తేడా లేకుండా ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధగా అన్ని ఏర్పాట్లు చేశారు. మా కోసం కొందరు ఆశ్రమ భక్తులను వినియోగించారు. మేము సౌకర్యంగా, సంతోషంగా ఉండే విధంగా జాగ్రత్త వహించారు. దాదాపు గంట గంటకీ స్వామీజీ మా కోసం ఏదో ఒక బహుమతులు పంపేవారు. యాపిల్స్, నారింజ పళ్ళు, పుస్తకాలు, మందులు, పూలదండలు, బిస్కెట్లు ఇంకా డబ్బాల్లో తినుబండారాలు పంపుతుండేవారు. మా కోసం ప్రత్యేకంగా ఆంధ్రా వంటకాలను వండించారు. మా పట్ల వారి దివ్యమయిన ప్రేమను అమృతంలాగా వర్షింపచేశారు.

ఈ విధమయిన గొప్ప ప్రేమ స్వామీజీ మా పట్ల చూపించారో అది మాకు ఆయన మా తోటపల్లి కొండల్లోని శాంతి ఆశ్రమంలో వారు నివసించిన రోజులను గుర్తుకు తెస్తోంది. ఆయన ఎప్పుడూ నన్ను తన సొంత వ్యక్తిలాగా భావించేవారు. ఆయన కంటే నన్ను ఎప్పుడూ భిన్నంగా అనుకునేవారు కాదు. ఒకరోజు నన్ను అడిగారు "స్వామీజీ! ఈ రోజు మనము ప్రత్యేకంగా ఆంధ్రా వంటకాలను తయారుచేయుమని చెబుతాము. ఈ రోజు ప్రత్యేకంగా ఇడ్లీలు తయారుచేయించుకుందామా?" ఆయన చిన్నపిల్లవాడి మాదిరిగా, ఎప్పుడూ అవ్యాజ్యమయిన ప్రేమానురాగాలు, దయాగుణము కలిగి ఉండేవారు. వారు మా ఆశ్రమంలో నివసించినప్పుడు మేము ఎంతగానో ఆశీర్వదించ బడ్డాము. మాకు చేతనయిన విధంగా వారిని సేవించుకోగలిగాము. దానికి మారుగా మేము వారి వద్దనుండి వేయి రెట్లు అధికంగా ప్రేమ, సేవ పొందాము. ఆయన వారి పూర్తి ప్రేమను, అనురాగాన్ని, ఆశీస్సులను మా మీద వర్షంలాగా కురిపించారు. దాదాపు పది రోజులు మేము వారి ఆశ్రమంలో విడిది చేశాము.

చివరి రోజున మేము ప్రయాణమయి బయలుదేరే ముందు స్వామీజీకి ఆరోగ్యం బాగాలేకపోయినా ఆయన మమ్మల్ని అందర్నీ పిలిచి కూర్చోబెట్టుకున్నారు. విద్యార్థుల చేత పాటలు పాడించుకుని విన్నారు. ఆయన శాంతి ఆశ్రమంలో ఉండగా వారు పాడిన పాటలే పిల్లలు పాడి వినిపించారు. స్వామీజీ ఆలోచనలు ఎంతో సున్నితంగా హృదయాన్ని కదిలిస్తాయి. మాకందరికి పేరు పేరునా అనేక పుస్తకాలు, మందులు, హిమాలయాల్లో దొరికే ప్రత్యేకమయిన మధురమైన తేనె మొదలైనవి బహుమతిగా ఇచ్చారు. ఆశ్రమవాసులకు, గురుకుల విద్యార్థులందరికీ బహుమతులు అందాయి. అంతేకాకుండా మా తిరుగు ప్రయాణానికి అవసరమయిన డబ్బు కూడా ఆయన



ఇచ్చారు. దివ్యజీవన సంఘం సమావేశ మందిరంలో ఏర్పాటు చేయబడిన రెండు సత్సంగాలు కూడా ఎంతో దివ్యానుభూతిని కలిగిస్తూ ఇప్పటికి కూడా మా జ్ఞాపకాల్లో పదిలంగా ఉన్నాయి. మేము అక్కడ గడిపిన పది రోజుల్లో స్వామి పరమానందజీ, స్వామి మాధవానంద జీ స్వామి వెంకటేశానంద జీ ఇంకా ఇతర సాధు మహాత్ములు మా పట్ల ఎంతో ప్రేమను చూపించారు.

1960 సంవత్సరంలో నేను కోటగిరిలో శాంతి కేంద్రములో ఉండగా అఖిల భారత దివ్యజీవన సమావేశాలు, అలాగే సకల మత సమ్మేళనము మైసూరులో జరిగినప్పుడు స్వామి శివానంద మహరాజ్ గారి పట్ల నాకున్న అత్యంత గౌరవము వలన ఆ సభలకు నేను అధ్యక్షత వహించాను. లలితాదేవి, ఇంకా ఇతర ఆశ్రమ భక్తులు ఎందరో ఆ సమావేశాల్లో పాలుపంచుకున్నారు. ఆ సమావేశాలకి దాదాపుగా అన్ని సంప్రదాయాలకు చెందిన ఐదువేల మంది భక్తులు హాజరయ్యారు. దాదాపుగా పది గంటలు ప్రవచనాలు జరిగాయి.

స్వామీజీ జీవితము ఎంతో ఆదర్శవంతమయినది. అది నాకు మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా, తూర్పు పడమర దేశాల్లోని లెక్కలేనంత మంది ఆత్మజ్ఞాన స్వరూపులకు ఆయన జీవితము గొప్ప ఆదర్శాన్నిచ్చింది. లక్ష్మీవిహార్లో నా గదిలో గత రెండు సంవత్సరాలుగా స్వామీజీ చిత్రపటము గోడ మీద ఉండేది. స్వామీజీ మహాసమాధి చెందారు అని నాకు కబురు తెలియడానికి కొద్ది సమయము ముందే నేను ఆ చిత్రపటాన్ని నా గది నుండి తీసివేసి ప్రక్కనే ఉన్న ఒక ఆంధ్ర భక్తుని గదిలో ఉంచాను. స్వామీజీ పరమపదించిన తర్వాత ఆయన దివ్యమయిన ఆత్మ నా లోపల ప్రవేశించిన అనుభూతి కల్గింది. దానికి ఎలాంటి కారణము నేను చెప్పలేను. ఆయన చిత్రపటము అయితే స్థలము మారింది కానీ, ఆయన దివ్యమయిన ఆత్మ అంతటా విశ్వవ్యాప్తమయినట్లుగా, సర్వాంతర్యామిగా, సర్వశక్తిమయంగా, సర్వస్వంగా ఇంకా ఇంకా ఎక్కువగా అనుభవంలోనికి వస్తోంది. అందువలన ఇప్పుడు నేను ఇంతకు పూర్వం కంటే శక్తివంతంగా, నూతన ఉత్తేజంతో వారి ప్రేమానురాగాలతో కనిపించసాగాను.

స్వామీజీ యొక్క పవిత్రమయిన ఆత్మ నన్ను కౌగలించుకున్నప్పుడు కలిగే తన్మయత్వము, ఆనందానుభూతి నేను మీకు మాటల్లో ఎలా వివరించి చెప్పగలను? మా ఇద్దరిది సుదీర్ఘకాల సన్నిహిత అనుబంధము. ఇప్పుడు నేను ఇంతకు ముందు కంటే ఎక్కువగా స్వామీజీ సన్నిధిని, కౌగిలింతలో కలిగే దివ్యానుభూతిని నిరంతరము పొందుతున్నాను. ఎందుకంటే మా ఇద్దరికి ఎడబాటు అనేది లేదు.

# శాంతి ప్రార్థన

## తమస్సు నుండి పరమశాంతి పొందదానికి మార్గము ఏది?

**శ్లో॥ సతిసక్తో నరోయాతి సద్భావం హ్యేక నిష్ఠయా ।**
**కీటకో భ్రమరం ధ్యాయన్ భ్రమరత్వాయ కల్పతే, ॥** (వి.చూ.శ్లో.359)

**తా॥** కీటకం నిత్యం దీక్షగా భ్రమరాన్ని ధ్యానించడం వలన ఏవిధంగా భ్రమరత్వాన్ని పొందుతుందో, అదేవిధంగా ఆత్మను గురించి నిరంతరం చింతించే వాడు ఆత్మతత్వాన్ని పొందగలుగుతాడు.

ఒక కీటకం భ్రమరం గురించి తీవ్రంగా ఆలోచించడం వలన భ్రమరంగా మారిపోతుంది. భ్రమరాలు గూడును నిర్మిస్తాయి. ఆ మట్టిగూటిలో పురుగును యుంచి ఒక చిన్న కన్నం కనబడేటట్లుగా ఉంచి, మిగిలిన భాగాన్ని పూర్తిగా కప్పి వేస్తాయి. ఆ కన్నంలోనుంచి పురుగును దీక్షగా చూస్తూ కాపలా కాస్తూ ఉంటుంది. లోపల ఉండె కీటకానికి ఈ చిన్న ద్వారము ద్వారా భయంకరంగా కాపలా కాసే భ్రమరము తప్ప మరేమీ కనిపించవు. ఆ కీటకం నిత్యం భ్రమరాన్నే చూస్తూ ఆలోచిస్తూ ఉంటుంది. ఎప్పుడైనా తప్పించుకోవాలని ప్రయత్నిస్తే భ్రమరం దానిని కుడుతూ, హింసిస్తూ ఉంటుంది.

మనకు ఎప్పుడైనా అది కుట్టడం అనుభవమయితే ఆ బాధ ఎంతటిదో తెలుస్తుంది. ఒకమారు కుడితేనే 5,6, అడుగుల పొడుగు మనిషి, 250 పౌన్ల బరువు ఉన్న మనిషి ఎంతో బాధకు లోనయి గోల పెడుతూ ఉంటే, అత్యల్పమయిన ఆ కీటకపు పరిస్థితిని ఏమని ఊహించగలం. ఈ విధంగా భ్రమరంచే హింసింపబడుతూ సదా దానినే ఆ కీటకం ధ్యానిస్తూ ఉంటుంది. అనన్య భక్తితో, ఏకాగ్రతతో నిరంతరము  చింతిస్తూ ఉంటుంది. ఈ విధంగా ధ్యానించడం మూలంగా చివరగా భ్రమరంగా మారుతుంది. ఎప్పుడయితే కీటకం భ్రమరంగా మారుతుందో దానికి ఆ గూటిని పగులకొట్టి పైకి రాగలశక్తి లభిస్తుంది. గూటిని పగులగొట్టి బయటకు వచ్చి ఎగిరి పోతుంది.

భ్రమరాలు తీసుకువచ్చే కీటకాలు నిజానికి భ్రమరంగా మారడానికి తగివున్నవే. భ్రమరం యొక్క గ్రుడ్డే ఆ దశను దాటి పురుగుగా మారిన తరువాత తీసుకువచ్చి గూటిలో బంధించి దానిని జాగ్రత్తగా సంరక్షిస్తూ భ్రమరంగా మారడానికి తల్లి ఈగ దోహదం చేస్తుందని జంతుశాస్త్ర పరీక్షకులు నిర్ధారణ చేశారు.

వేదాంత తత్త్వజ్ఞులు వారి కవితా దృష్టిలో ఈ ఉదాహరణను గ్రహించి నికృష్టంగా పురుగువలె ఉండి చూచేవాడు, అనుభవించేవాడు, ఆలోచించే వాడు జీవుడు. అనంతము, అఖండము అయిన పరమశాంతి స్వరూపాన్ని, తన్ను తాను తెలుసు కోవడానికి ఈ ఉదాహరణతో పోల్చి బోధించారు. సతి–సక్తః–సత్యాన్ని తెలుసు కోవడానికి జీవితాన్ని అంకితం చేసినవారు ఏకాగ్రమయిన మనోబుద్ధులతో సదా బ్రహ్మ గురించి చింతిస్తూ, ధ్యానిస్తూ, బ్రహ్మం అయిపోతారు. ఇక్కడ అయిపోవడం అనే పదాన్ని ఒక స్థితి నుండి మరొక స్థితిలోనికి మారడంగా అర్థం చేసుకోకుండా జాగ్రత్త వహించాలి. అంతవరకూ తాను ఆత్మగా భావిస్తున్న తత్త్వపు పరిధి విశాల మయి, వ్యాపించి చివరగా విశ్వవ్యాప్తంగా తానే ఉండడాన్ని గుర్తిస్తుంది. ఏ విధంగా కీటకంలో భ్రమరత్వం నిగూఢంగా ఇమిడి ఉందో అదేవిధంగా ప్రతీ వ్యక్తిలోను అనంతమై “శాంత్యోయమాత్మ” అణిగి ఉంది. కానీ ఎంతో కృషితో నియమ నిబంధనలకు లోనయి, సాధనను కొనసాగిస్తేనే ఆధ్యాత్మిక వ్యక్తిత్వం వికసిస్తుంది, పుష్పించి ఫలిస్తుంది. ప్రతి కీటకమూ భ్రమరంగా మారడం లేదు. అయినప్పటికీ ప్రతికీటకంలోనూ భ్రమరంగా మారే శక్తి ఇమిడి ఉంది.

కీటకంలో సహజంగా భ్రమరత్వం ఇమిడి ఉండడం వలననే కీటకం ఎంతోకాలం ధ్యానంలో మారుతూ సహనంతో వేచి ఉండి చివరగా భ్రమరంగా మారుతుంది. మానవ కీటకంలో గూడ దివ్యశక్తి నిగూఢంగా అణిగి ఉండడం వలననే సదా పరమాత్మ తత్త్వాన్ని ఏకాగ్రతతో ధ్యానిస్తూ చివరగా దివ్యమైన వ్యక్తిత్వంతో తన్ను తాను సర్వ వ్యాప్తమయిన బ్రహ్మంగా గుర్తిస్తుంది.

కీటకంగా ఉన్నప్పటి ఆకారాన్ని చూస్తే మనం దానిని భ్రమరంగా కాగలదని ఊహించలేము, అయినా అది భ్రమరమే. ఇదే విధంగా పరిమితులతో మరణించే సహజస్వభావంతో బాధామయ నికృష్ట జీవి అయిన వ్యక్తిత్వంలో దివ్యమయిన ఆత్మతత్త్వం మచ్చుకయినా కనిపించదు. కాని ఆత్మను గురించిన నిరంతర చింతనతో జీవుడు శరీర మనోబుద్ధులపై, వస్తువులపై, ఉద్రేకాలపై, ఆలోచనలపై తనకుగల తాదాత్మ్యాన్ని విడిచిపెట్టినప్పుడు, అంతవరకూ నికృష్టంగా కనిపించిన జీవుడే అఖండ సత్ చిదానంద పరమ శాంత స్వరూపంగా తన్ను తాను తెలుసుకుంటాడు.

కీటకం కీటకంగా ఉండడం మానేస్తే భ్రమరంగా మారుతుంది. అదే విధంగా మానవుడు జీవునిగా తన్ను తాను భావించడం మానేస్తే పరమ శాంత స్వరూపుడుగా ప్రకాశిస్తాడు.

**ఓం! ఓం! ఓం!**

## లోకశాంతి ప్రార్థన

పూజనీయమైన ఓ దివ్య స్వరూపా!
మా లోపలను వెలుపలను మీదను క్రిందను అంతటను
నిండియున్న ఓ సర్వాంతర్యామి! మా లోపల ప్రత్యణువు
నందును ఇమిడి యుండి మా నేత్రములకు నేత్రము.
కర్ణములకు కర్ణము, హృదయములకు హృదయము,
మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము,
ఆత్మలకు ఆత్మవై వెలుగొందు ఓ దేవా! ప్రేమైక మూర్తీ!
నిన్ను తెలుసుకొను భాగ్యము ఇప్పుడు ఇచ్చటనే మాకు ప్రసాదింపుము.
ఓ తేజోమయమూర్తీ! తూర్పు పడమరల
ఉత్తర దక్షిణముల, ఈ విశ్వము నందంతటను అందరును
నీ దివ్య తేజస్సును గ్రహింతురు గాక!
ఓ సచ్చిదానంద స్వరూపా!
ప్రతి మానవ హృదయమునందును, నానాజాతి మధ్యమునను
శాంతి సామరస్యములను ప్రతిష్ఠింపజేయుము.
ఓ దేవా! ఇదియే మా మనః పూర్వకమైన ప్రార్థన
లోకాస్సమస్తా స్సుఖినోభవంతు ! ఓం శాంతి శాంతి శాంతి ః

## మాతాజీ

నాలో నిగూఢంగా దాగిపోయిన భావాలను మేల్కొల్పింది మాతాజీయే. ఆమె పలకరింపులో ఓ జ్ఞానశక్తి ఉన్నది. ఆ శక్తి ఎందరినో వివేకవంతుల్ని చేస్తుంది. కొండలలో ఎక్కడో ఆరంభమైన జీవధార ఎన్నో విలువైన వనమూలికల దాహం తీర్చి వాటి స్వభావాన్ని అలవర్చుకున్నట్లు మాతాజీ అందరి స్వభావాల్ని అలవర్చుకున్నట్లు మాతాజీ అందరి స్వభావాల్ని అర్థం చేసుకుంటారు. ఎంతటి విచారించ తగ్గ విషయమైనా మౌనంగా దిగమింగుతూ తియ్యటి మాటలు చెపుతారు. ఆ మాటల్లో ఓ స్ఫూర్తి ఉంటుంది, జ్ఞానముంటుంది. మెదడులో అక్షరాలుగా మిగిలాయి. మన జీవితం మరొక జీవితానికి ఉపయోగపడితే ఆ జీవితం గొప్ప అందమైనదని మాతాజీ అనుబంధంతో తెలిసివచ్చింది. జీవితమంటే అనుక్షణం పోరాటమేనని ఆ పోరాటిన్ని అన్వేషించాలని, అన్వేషిస్తే... పోరాట రహస్యం తెలుస్తుందని ఆమె ప్రసంగాల ద్వారా అర్థమవుతుంది. సుతిమెత్తని మెదడు ఆలోచనలతో ఊపిరి ఆడనప్పుడు, నేనున్నానని అంటూ... ఆమె స్పర్శ ముందుకు నడిపిస్తుంది.

మలిశెట్టి
శ్రీనువాస రంగారావు (బన్ను)



# ఆనంద రామాయణము

(గత సంచిక తరువాయి) పరిష్కర్త : స్వామి సత్యాత్మానంద

## 5వ సర్గ

ఏవం తాసాం నృపసుతపత్నీనాం చ పృథక్ పృథక్ ।
యథాకాలే విధానేషు గర్భాధానాదికేషు చ ॥ 63
ఆగత్య జనకశ్చక్రే నానోత్సాహాన్ముదాన్వితః ।
అయోధ్యానగరీమధ్యే వాద్యఘోషో గృహే గృహే ॥ 64
మంగళాని చ సర్వత్ర న కుత్రాప్యస్తమంగళమ్ ।
న దరిద్రీ ఋణీ నాసీన్నాధివ్యాధిప్రపీడితః ॥ 65
రామాదిభిశ్చతుర్భిస్తైర్బంధుభిస్తదనంతరమ్ ।
పథగ్గేహేషు భార్యాభిః గార్హస్థ్యమధ్యనుష్ఠితమ్ ॥ 66
రామః ప్రాతః సముత్థాయ కృతశౌచాది సత్క్రియః।
ఆరుహ్య శిబికాం దివ్యాం స్నానార్థం సరయూం నదీమ్ ॥ 67
గత్వా కూలే వాహనాది విసృజ్య రఘునందనః ।
గచ్ఛంస్తస్యాః పావనార్థం సరవ్యాః పులినేముదా ॥ 68
మంత్రిభిః వేష్టితో గత్వా నత్వా తాం సరయూనదీమ్ ।
స్నాత్వా నిత్యవిధిం కృత్వా బ్రాహ్మణైః పరివారితః ॥ 69
దత్వా దానాన్యనేకాని గోభూధాన్యరసాదిభిః ।
సంపూజ్య సరయూం పుణ్యాం బ్రాహ్మణాన్ పూజ్య సాదరమ్ ॥ 70
యయౌ రథం సమారూహ్య రుక్మబంధనబంధితమ్ ।
రుక్మతంతురజ్జుభిశ్చ సర్వతః పరివేష్టితమ్ ॥ 71
పట్టకూలాదివసనైర్వరైరాచ్ఛాదితం శుభమ్ ।
వాజివాహం సారథినా సుస్నాతేన ప్రచోదితమ్ ॥ 72
కింకిణీవరమాలాభిర్ఘంటాభిరతిగర్జితమ్ ।
రుక్మదండధరైర్దూతైః అగ్రేదర్శితసత్పథమ్ ॥ 73
పథి నీరాజితః స్త్రీభిః వర్షితః పుష్పవృష్టిభిః ।
ప్రాప సత్వయం గృహం రామః సూర్యకోటిసమప్రభమ్ ॥ 74

అప్పుడప్పుడు జనకుడు వచ్చి, పలు మహోత్సవములను కావించి, సంతోషము పొందుచుండెను. అయోధ్యానగరమున అంతటను మంగళవాద్యములు మ్రోగు

చుండినవి. అన్నిచోట్లలోను శుభమహోత్సవములు తప్ప అమంగళప్రసక్తియే లేదు. అయోధ్యలో ఒక్కడును-దరిద్రుడును, అప్పులుగలవాడును, చింతాయుక్తుడు, వ్యాధి బాధితుడును లేడు. ఇట్లుండ శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు వారివారి బంధు పరివారములతో గృహస్థాశ్రమ ధర్మాలను పాటించుచుండిరి (66).

**శ్రీరాములవారి దినచర్యా వర్ణన.**

శ్రీరాముడు ఉదయమే లేచి, శౌచాది నిత్య క్రియలను తీర్చికొని దివ్య రథమునెక్కి, స్నానమునకై సరయూనదికి వెళ్ళి, తీరమున వాహనాదులను వదలి, మంత్రులతో మాటలాడుచు, ఆ నదికి పరిశుద్ధినిచ్చుటకై యిసుకదిబ్బలమీద కాలినడకతో ప్రవాహము వద్దకు పోయి, విప్రోత్తములచే పరివేష్టితుడై స్నానముచేసి, నిత్య కర్మానుష్ఠానము ముగించి, గో, భూ, తిల, హిరణ్య, ఆజ్య, వాస, ధాన్య, గుడ, రౌప్య, లవణాది నానాదానములనొసంగి, సరయూనదిని, బ్రాహ్మణులను సాదరముగా పూజించి, బంగారు గొలుసులచే శింగారింపబడిన రథమునెక్కి, పట్టుబట్టలచేత, స్వర్ణరజ్జువులచే అలంకరింపబడిన దివ్యమైన అశ్వములు కట్టబడి, స్నానముజేసి, మడిగట్టుకొనిన సారథిచేత నడుపబడుచుండు ఆ రథమున వచ్చుచు, వెండి బెత్తముల వారు, బంగారు బెత్తములవారు, బంగారు బెత్తములవారు, గజ్జలు, ఏకరూపదుస్తులు ధరించినవారు మొదలైనవారిచే చూపబడెను రాజమార్గమున

**అవరుహ్య రథాద్రామః పాదయోర్ధృత్య పాదుకే ।**
**వివేశ సీతాసందత్త పాదార్ఘ్యాచమనో గృహమ్ ॥** 75

**గత్వాఽగ్నిహోత్రశాలాయాం సీతయాఽఽసనస్థితః ।**
**అగ్నిహోత్రాదివిధినా వహ్నిం హుత్వా తతః పరమ్ ॥** 76

**స్ఫటికస్య చ లింగస్య కర్మమార్గం యథావిధి ।**
**లోకానాం శిక్షణార్థాయ కృత్వా పూజనముత్తమ్ ॥** 77

**జానక్యా దత్తపక్వాన్నానైవేద్యాది సమర్ప్య చ ।**
**బ్రాహ్మణాన్పూజ్య దానాద్యైః తోష్య లబ్ధ్వా తదాశిషః ॥** 78

**తులసీం చ గురుం ధేనుమశ్వత్థం మునిపాదపమ్ ।**
**పూజయిత్వా రవిం దేవం బ్రహ్మయజ్ఞం విధాయ చ ॥** 79

**గురోర్ముఖాచ్చ పౌరాణీం కథాం శ్రుత్వా తు సీతయా ।**
**గురుం పునః ప్రపూజ్యాథ బంధుభిః పరివేష్టితః ॥** 80

**ప్రార్థితశ్చ ముహుః పత్న్యా బ్రాహ్మణైః పరివారితః ।**



**నారికేళకపిత్థామ్రసులభాజంబుదాడిమైః ॥** 81

**ఖర్జూరికాపనసాద్యైః పక్వాన్నైః ఘృతపాచితైః ।**
**ఉపహారం సుఖం కృత్వా తాంబూలం పరిగృహ్య చ ॥** 82

**దివ్యవస్త్రాణి సంగృహ్య దృష్ట్వాఽఽదర్శే నిజం ముఖమ్ ।**
**నిరీక్షితశ్చ వైదేహ్యాఽఽరుహ్య స్యందనముత్తమమ్ ॥** 83

**వేష్టితో మంత్రిదూతాద్యైః తూర్యధ్వనిపురస్సరమ్ ।**
**మాతృగేహం తతో గత్వా తాః ప్రణమ్యావనిం గతః ॥** 84

**సవ్యా ప్రదక్షిణాం కృత్వా గత్వా రాజగృహం ప్రతి ।**
**సింహాసనస్థం రాజానం నత్వా స్థిత్వా తదాజ్ఞయా ॥** 85

నగరములోని స్త్రీలు పుష్పజల్లులు గురిపించుచు రత్నహారతులనెత్తుచు సేవింపగా తన మందిరమునకు వచ్చి, రథమునుండిదిగి, పాదుకలు తొడిగి, జానకిచేత ఇవ్వబడిన జలముతో చేతులు పాదములు కడిగి, కొద్దిగా నీటిని ఆచమించి, తన మందిరములోని అగ్నిహోత్రశాలలో ప్రవేశించి, సీతతోడ శ్రీమదగ్నిదేవుని ఆహూతులచే ఆరాధించి, లోక కళ్యాణము కొరకు విధివిధానముగా స్ఫటికలింగ రూపమున ఉన్న శ్రీసాంబసదాశివుని ఆరాధించి, సీతచే తేబడిన నైవేద్యాదికములను నివేదించి, దానములచే విప్రవర్యులను సంతృప్తిపరచి, వారి ఆశీర్వాదములను పొంది, గోపూజచేసి అశ్వత్థ వృక్షమును, తులసి చెట్టును ఆరాధించి శ్రీసూర్యుని ఉపాసించి బ్రహ్మయజ్ఞ విధానానంతరము శ్రీవశిష్ఠమునులవారినుండి, సీతతోడ పురాణపుణ్య కథలను విని, వశిష్ఠ మునులను సత్కరించి, తనబంధువులు చుట్టూ చేరగా వారితో వినోదముగా మాటలాడుచుండును. పిదప పత్నిచే పలుమార్లు ప్రార్థింపబడి, దివ్యఫలములు, దివ్యనేతితో తయారు చేయబడిన ఉపహారమును భుజించి, యథాసుఖముగా తాంబూలమును స్వీకరించి, దివ్యవస్త్రములను ధరించి, దర్పణమును దర్శించి, జానకీ కటాక్ష కవచితుడై రథమునెక్కి, మంత్రి మాతాదులు పరివేష్టించియుండ మంగళవాద్యములతో మాతృమూర్తుల మందిరంబునకు వెళ్ళి, తన తల్లులకు ప్రదక్షిణ నమస్కారములు చేసి, అట్లే తీర్థస్వరూపులైన దశరథులవారి రాజమందిరమునకు వచ్చి, సింహాసనాసీనుడైన దశరథమహారాజుకు నమస్కారములు జేసి, ఊరివారి పనులకు చక్కబరచి, రాజాజ్ఞనొంది, అడుగడుగున తండ్రిని గౌరవించుచు, నానావైభవములతో సముత్సాహ మహోత్సవమున తన మందిరమునకు వచ్చును. పిదప జానకీమాతచే ఇవ్వబడిన జలముచే హస్త పాద ప్రక్షాళన గావించి, ఆమెతో అన్ని సంగతులను సరస హాస్యోక్తులచే విచారించుచు,....

పౌరకార్యాణ్యనేకాని కృత్వా రాజ్ఞా విసర్జితః ।
యయౌ స్యందనమాస్థాయ నృపం నత్వా పునః పునః ॥ 86

తూర్యగీతనినాదైశ్చ నర్తనైర్వారయోషితామ్ ।
యయౌ స్వీయం గృహం రామః స్యందనాదవరుహ్య చ ॥ 87

భూమిజాదత్తపాద్యార్ఘ్యాచనీయాసనాదికమ్ ।
గృహీత్వా యద్బహిర్గత్వా కృతం తత్తాం న్యవేదయత్ ॥ 88

సర్వం వృత్తం కౌతుకేన హాస్యగీతాదిమంగళైః ।
రమయిత్వా భూమికన్యాం దివ్యవస్త్రాదిభూషితామ్ ॥ 89

తతో మధ్యాహ్నసమయే సరయ్వాం వాఽథ సద్మని ।
స్నాత్వా మాధ్యాహ్నికం కర్మ చకార రఘునందనః ॥ 90

నిత్యం యత్రాకరోత్‌స్నానం సరయూనిర్మలే జలే ।
తదాఖ్యయాఽభవత్తీర్థం రామతీర్థమితి స్ఫుటమ్ ॥ 91

తద్విఖ్యాతం త్రిభువనే చైత్రమాసి విశేషతః ।
మాధ్యాహ్నికం చ సంపాద్య బ్రాహ్మణైర్మంత్రిభిర్జనైః ॥ 92

ఇష్టైః సువర్ణపాత్రేషు త్రిపదాసు ఘృతేషు చ ।
పరిష్కృతేషు జానక్యా సీతాయా గతిలాఘవాత్ ॥ 93

క్వణత్కంకణమంజీర కింకిణీనూపురాదిషు ।
నదత్సు భోజనం చక్రే రాఘవో హర్షపూరితః ॥ 94

కరశుద్ధిం విధాయాథ భుక్త్వా తాంబూలముత్తమమ్ ।
తతః శతపదం గత్వా నిద్రాం కృత్వా తు సీతయా ॥ 95

పునర్వస్త్రాణి సంగృహ్య లబ్ధ్వా శస్త్రాణి సాదరమ్ ।
ధనుర్బాణౌ కరే ధృత్వా రథే స్థిత్వాఽథ బంధుభిః ॥ 96

పుష్పారామోద్యానకాదీన్ దృష్ట్వా తు కౌతుకేన చ ।
వాద్యఘోషైః నర్తకాద్యైః గత్వా స్వీయం గృహం పునః ॥ 97

సాయంసంధ్యాది సంపాద్య పునర్హుత్వా సవిస్తరమ్ ।
శంభుం భక్త్యా పునః పూజ్య కృత్వా చైవోపహారకమ్ ॥ 98

రత్నకాంచనమాణిక్య నిర్మితే మంచకే వరే ॥
దివ్యప్రాసాదమధ్యే స సీతయా రఘునాయకః ॥ 99



హాస్యగీతవినోదాద్యైః నిద్రాం చక్రే తతః పరమ్ ।
ఏవం నానాసముత్సాహైర్నినాయార్కసమాః సుఖమ్ ॥ 100

సరయూనదిలోగాని, తనమందిరమున గాని స్నానమాచరించి, మాధ్యాహ్నిక సత్కర్మలను ఆచరించును. ఇట్లు ప్రతినిత్యమును శ్రీరాముడు సరయూనదిలో ఎచ్చట స్నానముజేసెనో అచ్చట యిప్పటికిని రామతీర్థమని ప్రసిద్ధిగలదు. అది ముల్లోకములలోను విదితమై చైత్రమాసమున విశేష ఫలనీయమయినది. పిదప, మధ్యాహ్న అనంతరము; ఇష్టులు, బ్రాహ్మణులు, మంత్రులు కలిసి కూర్చుని, ముక్కాలుపీటమీద సువర్ణపాత్రలలో దివ్య పక్వాన్నములను కంకణ, మంజీర, కింకిణీ, నూపురాది ఆభరణములయొక్క కలమధుర ధ్వనులచే ఆనందమొనరించుచు, శ్రీసీతాదేవి వడ్డించుచుండ ఆ రాఘవోత్తముడు సుఖ భోజనము గావించి, చేతులు కడుగుకొని, తాంబూలమును సేవించి, నూరు అడుగులు అటునిటు నడిచి సంతసించును. కొంతసేపు నిద్రించి, పిదప నవనవాలంకార వస్త్రములచే అలంకృతుడై, ధనుర్బాణములను ధరించి, శస్త్రములను తీసికొని, రథమునెక్కి, వైభవముగా వెడలి, పూతోటలలోను, ఉద్యానములలోను, వనములలోను విహరించుచు, మరల మంగళవాద్య నర్తనాదులతోడ తన మందిరమునకు వచ్చును. పిదప సాయంకాల సంధ్యావందనాది. సత్కర్మలనాచరించి, సవిస్తరముగా అగ్నిదేవుని ఉపాసించి, పరమేశ్వరుని ఆరాధించి, ఆహారాదులను ఆరగించి, దివ్యసౌధమునందు సువర్ణరత్నాలంకృతమగు దివ్యశయనమున శ్రీరఘురాముడు సీతతో హాస్యగీతాది వినోదములను అందుచు సుఖనిద్రనొందును. ఇట్లే అత్యంతవిభవ మహోత్సవములచే పండ్రెండేళ్ళు గడచినవి (100)

ఐదు అత్యుత్తమ భావాలను సరిగా అర్థం చేసుకొని, ఆచరిస్తూ వాటితో నిత్యజీవితాన్ని మలచుకుంటే, మొత్తం గ్రంథాలయాన్నే కంఠస్థం చేసిన వారి కన్నా, మీరు ఎక్కువ విద్యావంతులు.

మీ శక్తిని వ్యర్థమైన మాటల్లో వృథా చేయక, మౌనంగా ధ్యానం చేయండి. మనశ్శక్తిని సమీకరించి ఆధ్యాత్మిక శక్తి జనక యంత్రంగా అవతరించండి.

గమ్యం తెలియక, నియంత్రణ లేని మనస్సు మనల్ని పతనమొందిస్తుంది. అధోగతిపాలు చేస్తుంది. నిగ్రహంతో, లక్ష్యంవైపు సాగిపోయే మనస్సు విముక్తిని ప్రసాదించి, విజయ శిఖరాలను అధిరోహింపజేస్తుంది.

–స్వామి వివేకానంద

# ఏకజీవ వాదము - దృష్టి-సృష్టి వాదము

( ఫిబ్రవరి సంచిక తరువాయి)　　　స్వామి బోధాత్మానంద సరస్వతి

## ప్రవచనం - 5

## అధునాతన పరిణత వేదాంత సిద్ధాంతము

**పూర్వపక్షము :** గురువు సాక్షాత్కారం పొందాడని శిష్యుడికి ఎలా తెలుస్తుంది?

**సిద్ధాంతి :** ఏక జీవవాదములో కానీ బహుజీవ వాదములో కానీ ఎవరికీ తెలియదు. గురువు బ్రహ్మ నిష్ఠ అని అర్ధం చేసుకున్నాడా లేదా అనేది శిష్యుడికి తెలియదు. ఉపదేశము ద్వారా అతను శ్రోత్రియ అనే విషయం తెలుసుకోవచ్చు. శిష్యుడు సందేహాలను అడిగినప్పుడు నివృత్తి చేయడం, క్రమ పద్ధతిలో వివరించడం, శిష్యుడు మొదటి దశలో ఉన్నప్పుడు గురువు కూడా మొదటి దశలోనే వివరిస్తాడు. శిష్యుడు మొదటి దశలో ఉన్నప్పుడు గురువు పదవ దశలో వివరించడు, మరియు మొదటి నుండి తొమ్మిది వరకు నాకు తెలియదు నీవే తెలుసుకో అని చెప్పరు. ఆ రకంగా శ్రోత్రియ ఆచార్యులు పద్ధతి ప్రకారంగా ఉపదేశిస్తారు, ఎందుకనగా వారు ఆ ప్రక్రియనంతా అర్ధం చేసుకున్నారు. బ్రహ్మనిష్ఠత్వము తెలియదు కానీ, ఒకవిధమైన శక్తి సామర్థ్యములు, స్పష్టత, అతను గురుకులంలో నివసిస్తున్నారు గనక జీవితంలో సహజత్వము ఇటువంటి అంశాలు తెలుస్తాయి. పరిస్థితులు అందరికి ఎదురవుతాయి కాబట్టి గురువు పరిస్థితులను ఎలా పరిష్కరిస్తున్నాడనేది తెలుస్తుంది. శిష్యుడు వీటన్నింటిని నేర్చుకోవచ్చు. అలాగే కఠినమైన గ్రంథాలను కూడా చాలా స్పష్టంగా వివరిస్తారు. మేధావి పురుషో విద్వాన్, ఊహాపోహ విచక్షణ కలిగినవారు, రాగము, భయము, క్రోధము వీడిన వారు, విశేషమైన సాధనచతుష్టయ సంపత్తి కలిగిన వ్యక్తికి మాత్రమే జ్ఞానం లభిస్తుంది. కల్పిత గురువు అనగా ఆ గురువులో మొదటగా జీవుడు ఆభాసము, రెండవది నేను ఆ ఉపదేశమును అనుభవం పొందే వరకు జ్ఞానమును ఊహించవచ్చును. అతను బ్రహ్మ నిష్ఠనా? కాదా? అనేది కూడా కల్పితము. కానీ శ్రేష్ఠమైన గురువని చెప్పవచ్చు. సాధారణ జీవనం కొనసాగిస్తూ జీవన్ముక్త లక్షణాలను వ్యక్తపరుస్తారు. బహుజీవవాదములో ఏదైతే వాస్తవమో ఏకజీవ వాదములో కూడా అదే వాస్తవం.

కానీ వాస్తవానికి నేను వ్యవహరిస్తున్నది మరొక అంశమైన జీవుడా? లేదంటే జీవ ఆభాసమా ? అనేది నాకు తెలియదు.

**పూర్వపక్షము :** ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వ దర్శినః గురువు బోధిస్తాడు, గురువు జ్ఞానాన్ని తెలుసుకున్నాడు అని శాస్త్రం చెబుతుంది.



**సిద్ధాంతము :** దానిని కూడా కల్పన చేయాలి.

కఠోపనిషద్, ముండకోపనిషద్, ఛాందోగ్యోపనిషద్, భగవద్గీత లను కూడా ఏకజీవ వాదములో వివరించవచ్చు.

**పూర్వపక్షము :** తైత్తిరీయ ఉపనిషత్తు శీక్షావల్లీ చివరిలో ఉపాసన మొదలైనవి ఉపదేశించారు, విద్యార్థుల యొక్క నమును ఆచరించవలెను, ముండనం చేస్తారు, ఆ స్నాతకోత్సవము, సమావర్తన సంస్కారము జరిగింది. వారు విశేషస్నానమును తరువాత గురువు బోధిస్తాడు సత్యాన్న ప్రమదితవ్యం, ధర్మాన్న ప్రమదితవ్యం, కుశలాన్న ప్రమదితవ్యం, భూత్యై న ప్రమదితవ్యం, స్వాధ్యాయప్రవచానాభ్యాం న ప్రమదితవ్యం మొ.. దీనిని శిష్యానుశాసనం అంటారు.

1. అకల్పిత గురువు కల్పిత శిష్యుడిని శాసిస్తున్నాడా?
2. అకల్పిత గురువు కల్పిత శిష్యుడిని శాసిస్తున్నాడా?
3. కల్పిత గురువు ఆకల్పిత శిష్యుడిని శాసిస్తున్నాడా?
4. కల్పిత గురువు కల్పిత శిష్యుడిని శాసిస్తున్నాడా?

ఏది సత్యం ?

**సిద్ధాంత పక్షము:** స్వప్నములో గురువు ఉన్నాడు, శిష్యుడున్నాడు. ఈ గురువు ఎక్కడి నుండి వచ్చాడు? ఎవరు ? ఇతను కల్పితమా? కాదా? అని స్వప్నము కొనసాగుతుండగా అడుగుతారా? అటువంటి ప్రశ్నలేమీ ఉండవు. ఈ ప్రశ్నలేవీ చెల్లవు. ఏకజీవ వాదములో కూడా చెల్లవు.

1. ఇద్దరూ కల్పితమని చెప్పలేరు ఎందుకనగా అన్యోన్య ఆశ్రయ దోషము ఏర్పడుతుంది.

2. ఇద్దరు అకల్పితమని చెప్పలేరు ఎందుకనగా అకల్పితమని చెబితే ఇద్దరు జీవులుంటారు.

3. గురువు అకల్పితము, శిష్యుడు కల్పితము అనుకుంటే, అతను ఎందుకు శిష్యుడిని కల్పన చేసి ఉపదేశము చేస్తాడు? అతను కల్పన చేయవలసిన అవసరం లేదు. తనంతట తానుగా ఆనందిస్తాడు.

4. గురువు కల్పన, శిష్యుడు అకల్పితము. అకల్పిత శిష్యుడు గురువును కల్పన చేయగలడు, కానీ ఈ గురువు కల్పన ఎక్కడినుండి ఏర్పడింది అనేది ఆలోచించవలసిన అవసరం లేదు. ఎందుకనగా ఉపదేశము ముఖ్యము. నిత్యం

గుర్తుంచుకోవలసిన అంశం అత్యంత ముఖ్యమైనది వేదాంతము ప్రమేయ ప్రధానము. వేదాంతము ద్వారా ఏదైతే వ్యక్తపరచబడుతుందో ఆ బ్రహ్మ అత్యంత ముఖ్యం. గురువు లేదా శిష్యుడు ముఖ్యం కాదు. ప్రమాత ముఖ్యం కాదు, అనగా గురువు ముఖ్యం కాదు, ఈ పుస్తక రచయిత ఎవరు అనేది ముఖ్యం కాదు, ఆ ఉపదేశం ఏమిటనేది ముఖ్యం. జీవుడు బ్రహ్మ ఒకటే అనే విషయమును తెలియజేయకుండా ఏదో అపరా విద్యను తెలియజేస్తే దానికి ప్రాముఖ్యత అనేది లేదు. జీవుడు మరియు బ్రహ్మ ఒకటి అని తెలియజేయడంలో అనేక మంది ఆచార్యులున్నారు. ఆచార్య ఎవరు ? ఈ గ్రంథానికి ఎటువంటి అధికారిని ఆశిస్తున్నారు? అనే ప్రకారంగా అర్థం చేసుకుంటాము.

**పూర్వ పక్షము :** 1. బహుజీవ వాదములో జ్ఞానము లభించినప్పుడు శిష్య పరంపర అనేది కొనసాగుతుంది.

ఏకజీవవాదములో ఆ పరంపర అనేది ఉందా? పూర్వం జ్ఞానమును పొందినది ఎవరు? స్వప్నమువలె ఒకవేళ ఒక జీవుడు జ్ఞానమును పొందితే ఆత్మసాక్షాత్కారమవుతుంది, జగత్ ప్రతిషేధింబడుతుంది. సాక్షాత్కారం పొందలేదంటే జగత్ కొనసాగుతుంది.

2. ఒకవేళ సాక్షాత్కారం పొందలేదు అనినచో, వామవేవుడు, శుకదేవుడు వీరంతా బ్రహ్మజ్ఞానం పొందారు, వీరి సక్షాత్కారమును తెలియజేసే శృతి వాక్యాలను ఎలా వివరిస్తారు?

**సిద్ధాంతి :** జ్ఞాన పరంపర కొనసాగడానికి సంప్రదాయ పరంపర ఉండాలనే నియమేమీ లేదు. గురువుయొక్క జ్ఞానము ఉపదేశం ద్వారా ఉపలబ్ధం అవుతుంది. గురువు ద్వారా ఉపదేశము ఎలా పొందాడు అనే ప్రశ్నలకు సమాధానం –స్వప్నంలో మనం ఈ ప్రశ్నలన్నీ అడుగము. స్వప్నంలో శాస్త్రము సంప్రదాయము ఎక్కడనుండి వచ్చాయి? గురువు, ఉపదేశము, ఇతర జీవులు, బంధనం వలె కేవలం కల్పితం.

స్వర్గము, మోక్షము అనేవి కూడా భ్రాంతి, అవి దీర్ఘకాలము వ్యక్తమవుతున్నాయి.

**దీర్ఘ స్వప్నే స్ఫురంత్యేతే స్వర్గ మోది విభ్రమాః**

స్వర్గము మోక్షము ఇవన్నీ స్వప్నములో భాగమే. బంధనము, గురువు, శాస్త్రము అన్నీ కల్పితములు.

**న శాస్తా న శాస్త్రం న శిష్యో న శిక్షా న చత్వం న చాహం న చాయం ప్రపంచః స్వరూపావబోధాత్ వికల్పా సహిష్ణుః తదేకో వశిష్ట, శివః కేవలోహం**



గురువు లేదు, శాస్త్రము లేదు, శిష్యుడు లేదు, ఉపదేశము లేదు, నీవు, నేను ఈ ప్రపంచము అందరూ కల్పనమ్. కల్పనలో కార్య కారణ సంబంధాన్ని చూపించవచ్చు. కల్పనకు అతీతంగా కార్యకారణమనేది అవసరం లేదు. జీవుడు ఎవరైతే సాక్షాత్కారం పొందాలి అనుకుంటాడో ఆ జీవుడికి శుకదేవుడు, వామదేవుడు మొదలైన వారికి సంబంధించిన శృతి వాక్యాలు ఆదర్శప్రాయములు. అవి అర్థవాద వాక్యములు. నీవు కూడా మోక్షమును పొందవచ్చునని నిరూపిస్తున్నాయి. ఎందుకనగా జీవన్ముక్తి సాధ్యం అవుతుందా లేదా అనే విషయంలో నాకు ప్రమాణం కావాలి అందుకు ఈ వాక్యాలు ప్రమాణం. జీవన్ముక్తి సాధ్యమవుతుందని నిరూపిస్తున్నాయి.

**"ఋషిర్వామదేవ తద్ యో యో దేవానాం ప్రత్యబుధ్యత స ఏవ తద్ అభవద్ తథర్షీనాం తదా మనుష్యాణాం", "బహవో జ్ఞాన తపసా పూతామద్భావమాగతాః"** ఈ వాక్యాలన్నీ బహువచనంలో ఉన్నాయి శృతి మాతనే చెబుతోంది కదా అన్నచో, ఎవరైతే అనేకత్వము ఉంది అని భావిస్తున్నారో వారికోసం ఈ వాక్యాలు, ఈ వాక్యాలన్నీ అనువాదక వాక్యాలు. వాస్తవానికి అనేకత్వమనేది లేదు జీవుడు ఒక్కడే, సిద్ధాంతబిందు శ్రీ మధుసూదన సరస్వతి గారు రచించిన గ్రంథము పైన గౌడబ్రహ్మానందుల వారు గౌడబ్రహ్మానందీయ టీకా రచించారు. అందులో సమస్త శంకా మల ప్రక్షాళనం స్వప్న దృష్టాంత గంగా సలిల దారా అని అన్నారు. అనగా గంగా జలము లాంటి స్వప్ని ఉదాహరణము ద్వారా మలరూపమైన సమస్త సందేహాలు తొలగిపోతాయి. ఏది ఎలా సాధ్యమవుతుంది, అది ఎలా సాధ్యమవుతుంది. అది ఎలా జరుగుతుంది, ఇది ఎలా జరుగు తుంది... స్వప్నంలో ఎలా జరుగుతున్నాయో అలాగే జాగ్రత్ లో జరుగుతున్నాయి. మాండూక్య ఉపనిషత్తులో గౌడపాదాచార్యులు రెండవ అధ్యాయములో దాదాపుగా జాగ్రత్ ప్రపంచం స్వప్నము వాలే అని వివరించారు. ఒక్కసారి అది అర్థమయిందంటే అద్వైతం చాలా సులభం. మూడవ అధ్యాయం అద్వైత ప్రకరణం. జగత్ మిధ్యా అని అర్థం చేసుకున్న తరువాత అద్వైత ప్రకరణ వివరించారు. నేను ఎప్పుడైతే వ్యవహారానికి సత్యత్వ బుద్ధిని ఇవ్వడం తగ్గిస్తానో అప్పుడు నేను బ్రహ్మ అనేది స్పష్టమవుతుంది, నిశ్చయమవుతుంది, ఈ ఆలోచన విధానం ఎల్లప్పుడూ మనలో ఉండాలి. జగత్ యందు సత్యత్వ బుద్ధి ఉన్నంతవరకు కూడా దీనిని జీర్ణించుకోవడం చాలా కష్టం. నేను ఇతరులకు ఉపదేశించినప్పుడు బుద్ధిపూర్వకముగా చెప్పగలను, కానీ నాకు పరిస్థితి ఏర్పడినప్పుడు నేను దానిని మిథ్యా గా చూడడం చాలా కష్టం, అందువలన దృష్టి సృష్టి వాదము, ఏక జీవ వాదము చాలా ఉపయోగకరమైనవి జగత్ మిథ్యా అని అర్థం చేసుకోవడానికి.

# సర్వ వేదాంత సిద్ధాంత సారసంగ్రహం

**॥ఓం॥**

**శ్రీమత్పూజ్యభగవత్పాదశఙ్కరాచార్యవిచరితః**

**శఙ్కరప్రసాదినీ టీకా సహితః (పూజ్యశ్రీ బోధాత్మానంద సరస్వతి స్వామి)**

## సాధనచతుష్టయమ్

### నిత్యానిత్యవస్తువివేకః

**ఐహికార్థేష్విహలోకే ప్రాప్తవిషయేషు స్రక్చన్దనవనితాదిష్వాముష్మికార్థేషు పరలోక స్వర్గాదషు ప్రాప్తభోగేష్వనిత్యత్వేన నిశ్చయాత్। హిశబ్దోఽవధారణార్థః। "తద్యథేహ కర్మచితో లోకః క్షీయత ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే" ఇత్యాదిశ్రుత్యా భోగవిషయాణామనిత్యత్వముక్తమ్। అనేన నిశ్చయేన తేషు యన్నైస్పృహం తుచ్ఛబుద్ధిశ్చ జాయేతే, భవతః తద్వైరాగ్యమితీర్యతే కథ్యతే। ఆచార్యప్రవరైః వివేకచూడామణౌ వైరాగ్యమనేన శ్లోకేన పరిభాషితం "తద్వైరాగ్యం జిహాసా యా దర్శనశ్రవణాదిభిః। దేహాదిబ్రహ్మపర్యన్తే హ్యనిత్యే భోగవస్తుని" ఇతి।**

ఐహిక అర్థేషు అనగా ఈ లోకంలో లభించే పూలమాల, చందనం, స్త్రీ మొదలైన విషయాలు, ఆముష్మిక అర్థేషు అనగా పరలోకంలో స్వర్గాది లోకాలలో లభించే భోగాలు, ఇవి నిశ్చయముగా అనిత్యం. ఈ నిశ్చయము ద్వారా ఈలోకములోని, పరలోకములోని భోగాలయందు ఆకర్షణ లేకపోవడం, మహత్వబుద్ధి తొలగిపోవడమే వైరాగ్యం. హి శబ్దము నిశ్చయముగా అనే అర్థాన్ని ఇస్తుంది. భోగ విషయం అనిత్యమని శృతి ద్వారా తెలియజేస్తున్నారు. "ఏరకంగానైతే ఇక్కడ కర్మ ద్వారా లభించినవి క్షీణజంచిపోతున్నాయో అదే విధంగా అక్కడ కూడా పుణ్యము ద్వారా లభించినవి క్షీణించి పోతున్నాయి" (ఛా. ఉ: 8. 16) వివేకచూడామణిలో ఆచార్యులు వివరించారు "దేహమునుండి మొదలుకొని బ్రహ్మదేవుడి వరకు చూడటము ద్వారా (ఈ లోకములోని ఫలితములు అనిత్యం), వినటము ద్వారా (పరలోక భోగ విషయములు అనిత్యం) వాటిని పొందాలనే కోరికను వదలిపెట్టటమే వైరాగ్యం.

**నిత్యానిత్యపదార్థవివేకాత్పురుషస్య జాయతే సద్యః।**
**స్రక్చన్దనవనితాదౌ సర్వత్రానిత్యవస్తుని విరక్తిః ॥24॥**

**అర్థం స్పష్టం:**

**నిత్యానిత్యపదార్థవివేకాన్నిత్యశ్చా నిత్యశ్చ నిత్యానిత్యౌ తౌ పదార్థౌ తయోర్వివేకాత్పురుషస్య వివేకినః సద్యః స్రక్చన్దనవనితాదౌ సర్వత్రానిత్యవస్తుని విరక్తిర్జాయతే।**

నిత్యము మరియు అనిత్యము నిత్యానిత్యములు, అవే పదార్థములు. ఆ పదార్థముల యొక్క వివేకమునుండి పురుషుడిలో, వివేకిలో పూలమాలను ధరించాలని గానీ చందనమును ధరించి అందరిని ఆకర్షించేయాలనిగానీ, స్త్రీని



పొందాలనే కోరిక మొదలైనవాటి నుండి మరియు అంతటా ఉన్న అనిత్యవస్తువుల నుండి వైరాగ్యం ఉత్పన్నమవుతుంది.

**నను సర్వేష్వనిత్యవస్తుషు వివేకసత్త్వేపి వైరాగ్యం నైవ జాయతే। యథా భోజనాదిషు తృప్తిరనిత్యా తథాపి నతేషు వైరాగ్యం దృశ్యతే। బాఢమ్। తేషు దోష దర్శన సంస్కార సచినాదేవ వైరాగ్యమితి విస్తరేణ వివృణోతి కాకస్యేతి**

ప్రశ్న: అన్ని అనిత్యవస్తువులలో వివేకము ఉన్నప్పటికిని వైరాగ్యమే లభించడం లేదు. భోజనాదియందు తృప్తి ఏ రకంగా అనిత్యమో అదే విధంగా అన్నింటిలో వైరాగ్యం లభించడం లేదు.

**సమాధానం :** సత్యం! సంస్కారముల సహాయముతో వాటిలో దోషాలను చూడటమే వైరాగ్యం అని విస్తారంగా వివరిస్తున్నారు. కాకస్య

**కాకస్య విష్ఠావదసహ్యబుద్ధిర్భోగ్యేషు సా తీవ్రవిరక్తిరిష్యతే।**
**విరక్తితీవ్రత్వనిదానమాహుర్భోగ్యేషు దోపేక్షణమేవ సన్తః ॥25॥**

కాకిరెట్ట వేసినప్పుడు దానియందు మనకు ఎంత అసహ్యబుద్ధి కలుగుతుందో అదే విధంగా భోగవిషయాలయందు అసహ్యబుద్ధి కలగడంనే తీవ్రవిరక్తిగా తెలియజేస్తున్నారు.

**ఐహికాముష్మికార్థేషు భోగ్యేషు యా కాకస్య విష్ఠావదసహ్యబుద్ధిర్యథా తత్ర దోషదర్శనేన జిహాసా దృశ్యతే యథాతస్య స్పర్శనం గ్రహణం దర్వనిఇఛసహ్యం తథైవ యాసహ్యబుద్ధిఃసా**

**తీవ్రవిరక్తిరుత్కృష్టవైరాగ్యమిష్యతే। సన్తో మహాత్మానః సత్పురుషా భోగ్యేషు దోషేక్షణం పౌనః పున్యేన దర్శనమేవ విరక్తితీవ్రత్వనిదానం తీవ్రవిరక్తేర్ముఖ్య కారణమాహుః।**

కాకి రెట్ట వేసినప్పుడు దానిని చూడాలన్నా, స్పర్శించాలన్నా, తీసుకోవాలన్నా ఎంతటి అసహ్యబుద్ధితో దానిని వదిలిపెట్టాలనే కోరిక ఏదైతే ఉంటుందో, అంతటి అసహ్యబుద్ధితో ఈ లోకంలోనూ పరలోకంలోనూ ఉండే విషయ భోగాలను వదిలి పెట్టాలనే కోరికను కలిగిఉండటమే తీవ్ర వైరాగ్యము. మహాత్ములు సత్పురుషులు మరల మరల దోషాలను దర్శించడమే తీవ్ర విరక్తికి కారణం అని తెలియజేసారు.

**తత్ర దోషదర్శనేన వైరాగ్యేణ చ కిం భవతీత్యుచ్యతే। ప్రదృశ్యత ఇతి –**

దోషదర్శనం ద్వారా మరియు వైరాగయము ద్వారా ప్రయోజనం ఏమిటి? అనగా తెలియజేస్తున్నారు. ప్రదృశ్యతే–

**ప్రదృశ్యతే వస్తుని యత్ర దోషో న తత్ర పుంసో–స్తి పునః ప్రవృత్తి।**
**అన్తర్మహారోగవతీం విజానన్ కో నామ వేశ్యామపి రూపిణీం వ్రజేత్ ॥26॥**

పురుషుడు ఏ వస్తువులో అయితే దోషమును చూస్తాడో ఆ వస్తువు యందు మరల ప్రవృత్తిని కలిగి ఉండడు (అనగా ఆవస్తువును పొందాలనే ఆలోచన ఉండదు). వేశ్య ఎంతో అందముగా, సుందరముగా ఉంది, కానీ సకలరోగాలను కలిగి ఉంది

అని తెలిసి ఏ పురుషుడు వెళతాడు ఆ వేశ్య దగ్గరకు?

**యత్ర యస్మిన్వస్తుని భోగ్యవస్తుని దోషః ప్రదృశ్యతే ప్రకృష్టరూపేణ స్పష్టతయా దృశ్యతే తత్ర పుంసః పునః ప్రవృత్తిర్నాస్తిః ఏతద్దృష్టాన్తేన ప్రతిపాద్యతే। రూపిణీం వేశ్యామప్యన్తర్మహారోగవతీం విజానన్కో నామ కః పురుషస్తాం ప్రతి వ్రజత్। భోగ్యవస్తు బన్ధస్య సంసరణస్యానేకయాతనాయాశ్చ కారణం భవేదితి జ్ఞాత్వా కస్య వైరాగ్యం నోపజాయతే। యేషాం వైరాగ్యం నోపజాయతే తేషాం వివేకో నిష్ఫల ఏవ।**

ఏ భోగవస్తువులో స్పష్టముగా దోషాలను చూస్తారో ఆ భోగ వస్తువులయందు పురుషుడికి మరల వాటిని పొందాలనే కోరిక ఉండదు. దీనిని ఉదాహరణ ద్వారా ప్రతిపాదిస్తున్నారు. సౌందర్యముగా ఉన్న వేశ్య అనేక రోగాలను కలిగి ఉన్నదని తెలిసి ఎవరు మాత్రం ఆ వేశ్యను పొందాలి అనుకుంటారు! భోగ్య వస్తువు బంధానికి, సంసారానికి మరియు అనేక యాతలను కారణమని తెలిసి ఎవరిలో వైరాగ్యం ఉ త్పత్తి కాకుండా ఉంటుంది! ఎవరిలో అయితే వైరాగ్యం లభించదో వారి యొక్క వివేకం నిష్ఫలం మాత్రమే అనగా ఆ వివేకం ద్వారా ఎటువంటి ఉపయోగం లేదు.

**ఇహలోకపరలోకభోగేషు దోషాః కే?**

ఈలోకభోగాలలో పరలోక భాగాలలో ఉన్న దోషాలు ఏమిటి ?

**తత్ర సుఖీషు – ఆ సుఖాలలో**

**1. దుఃఖమిశ్రితత్వమ్ – "యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే",**

దుఃఖము తో కూడిన సుఖము "ఏ విషయాలు విషయ ఇంద్రియ సంబంధం వలన ఏర్పడుతాయో అవి దుఃఖాన్ని మాత్రమే ఇస్తాయి"(గీ: 5.22),

**2. అనిత్యత్వమ్ – "శ్వోభావా మర్త్యస్య యదన్తకైతత్", "ఆద్యన్తవస్తః కౌన్తేయ",**

అనిత్యం – "ఇవి రేపు ఉంటాయో లేదో తెలియదు, అశాశ్వతమైనవి" (1.1.26), "ఓ అర్జున! ఆది అంతాలు కలిగినవి. ?" (5.22).

**3. ఆగమాపాయిత్వమ్ "మాత్రాస్పర్శాస్తు కౌన్తయ శీతోష్ణసుఖదుఃఖదాః! ఆగమాపాయినోనిత్యాః"**

వస్తూ పోతూ ఉండడం – "ఓ అర్జునా! శ్రోత్రాది ఇంద్రియాలు శబ్దాది విషయాలతో కలిసినప్పుడు చలిని, వేడిని, సుఖమును, దుఃఖమును ఇస్తున్నాయి. ఇవి వస్తున్నాయి, పోతున్నాయి కావున అనిత్యమైనవి" (గీ: 2.14).

**4. సర్వేన్ద్రియాణాం జరయితృత్వమవసాదయితృత్వమ్ "సర్వేన్ద్రియాణాం జరయన్తి తేజః",**

అన్ని ఇంద్రియాలు సామర్థ్యాన్ని కోల్పోవడం – "అన్ని ఇద్రియాలయొక్క తేజస్సు లేదా శక్తి క్షీణించిపోతుంది"(క.ఉ : 1.1.26).

**(సశేషం)**



## వార్తలు

## కార్యక్రమములు

**03-03-2026 హోళీ పండుగ**

తేది. 19-03-2026 (గురువారం): అమావాస్య అన్నపూర్ణా సదన్లో దుర్గాదేవి అష్టోత్తర శతనామార్చన ఉ॥9.00గం.లకు నిర్వహించబడును.

తేది. 19-03-2026 (గురువారం): ఉగాది నూతన సంవత్సరము సందర్భంగా ఉ॥గం.7.30ని॥లకు శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామార్చన జరుపబడును.

తేది.19-03-2026 (గురువారం): వసంత నవరాత్రులు ప్రారంభం

తేదీ : 19-03-2026 నుండి తేది 27-03-2026 (శుక్రవారం) వరకు దిగువ ప్రార్థనా మందిరము వద్ద ఉ॥గం. 7.30ని॥లకు శ్రీ సీతారాముల అష్టోత్తర శతనామార్చన వారం రోజులు నిర్వహించబడును.

| | |
|---|---|
| **1. మాతృ ఆశ్రమం**<br>శ్రీ శాంతి ఆశ్రమము<br>తోటపల్లి కొండలు,పిన్ : 533 446<br>వయా శంఖవరం, కాకినాడ జిల్లా<br>సెల్ :7382009962<br>రిసెప్షన్ : 7815890094<br>e-mail : srisanthiashram@gmail.com | **4. కోటగిరి శాఖ**<br>పీస్ సెంటర్, డార్మోనా రోడ్,<br>కోటగిరి-643217, నీలగిరిజిల్లా,<br>తమిళనాడు,<br>ఫోన్ : 04266- 271945<br>e-mail: vsvmsktg@yahoo.com<br>vsvmsktg@gmail.com |
| **2. విశాఖ : శాంతి ఆశ్రమము**<br>లాసన్స్‌బే, పెదవాల్తేరు-530 017<br>విశాఖపట్నం<br>ఫోన్ : 0891 - 2538689<br>e-mail : srisanthiashramvsp@gmail.com | **5. కాకినాడ శాఖ**<br>శాంతి ఆశ్రమము,అశోక్ నగర్<br>కాకినాడ - 533 004<br>కాకినాడ జిల్లా |
| **3. విశ్వశాంతి క్షేత్రం**<br>కైలాసగిరి<br>విశాఖపట్నం | **6. పిఠాపురం శాఖ**<br>స్టువర్టు పేట,పిఠాపురం-533 450<br>కాకినాడ జిల్లా |

Website : www.srisantiashram.org

## విరాళములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ కొమరగిరి వెంకటరామారావు గారు (రాజమండ్రి) | 10,000/- |
| 2. | పూజ్యశ్రీ స్వామి రమణభగవాన్ గారు (అరుణాచలం) | 5,000/- |
| 3. | శ్రీ రాపాక సుబ్రహ్మణ్యం గారు (రామచంద్రపురం) వీరి మేనత్తగారు లేటు శ్రీమతి కొర్లేపర సత్యవతిగారి జ్ఞాపకార్థం | 10,000/- |
| 4. | శ్రీ జి.ఎమ్.వి. రమణగారు (ఢిల్లీ) | 10,000/- |
| 5. | శ్రీ పైడా వెకంట నారాయణగారు కళ్యాణిగారు, స్వర్ణగారు కిషోర్‌గారు, శ్రేయాష్‌గారు, ఉదయ్‌గారు, మహేష్‌గారు (కాకినాడ) | 12,000/- |
| 6. | శ్రీ పైడా శ్రీరామకృష్ణయ్యగారు (కాకినాడ) | 10,000/- |
| 7. | శ్రీ కె.ఈశ్వరరాజు గారు | 10,000/- |
| 8. | శ్రీ కె.ఎమ్.ఎమ్. కృష్ణరాజు గారు | 10,000/- |
| 9. | శ్రీమతి వేల్పూరి సీతాదేవి గారు (విశాఖపట్నం) | 1,00,000/- |
| 10. | శ్రీ మురాల అరుణరాజు గారు (కాకినాడ) | 5,001/- |
| 11. | శ్రీ ఎన్ వపన్‌కుమార్ రెడ్డి గారు (హైదరాబాదు) | 5,000/- |
| 12. | శ్రీ డా॥ జి.వి.కృష్ణారావు గారు (గుంటూరు) | 5,000/- |
| 13. | శ్రీమతి నల్లమిలిల్ల సులోచనగారు (రాజమండ్రి) | 13,000/- |
| 14. | శ్రీ పైడా వెంకటేశ్వరరావు గారు (కాకినాడ) | 3,000/- |
| 15. | శ్రీమతి బయ్యన జయశ్రీ గారు (హైదరాబాదు) | 5000/- |
| 16. | శ్రీమతి ఆర్. రమాదేవి గారు (వేళంగి) | 10,000/- |
| 17. | శ్రీమతి అల్లూరి లక్ష్మీనరసమ్మగారు (శాంతి ఆశ్రమం) | 5000/- |
| 18. | శ్రీ యెలుగుల శివకేశవరావుగారు (చింతలూరు) జ్ఞాపకార్థం వీరి కుటుంబసభ్యులు గరుకు స్తంభం నిమిత్తం | 10,000/- |
| 19. | శ్రీమతి పందిరిలక్ష్మిగారు (శాంతిఆశ్రమం) | 3000/- |
| 20. | శ్రీ రెడ్డి వెంకటరావు గారు (కాకినాడ) | 5000/- |
| 21. | శ్రీ కె.అశోక్‌గారు, వి. రఘుగారు (బెంగుళూరు) మరియు టి. సోమశేఖర్‌గారు (విజయనగరం) | 10,000/- |
| 22. | శ్రీ లేటు గరిమెళ్ళ సన్యాసిరావుగారు | 3116/- |
| 23. | శ్రీమతి ఆర్. వసుమతినాయుడు గారు (పూణె) | 19,000/- |
| 24. | శ్రీమతి జి. కన్యాకుమారి గారు & ఫ్యామిలీ (హైదరాబాదు) | 20,000/- |
| 25. | శ్రీ జొన్నలగడ్డ ప్రభాకర్‌గారు (హైదరాబాదు) | 10,000/- |
| 26. | శ్రీ పూజ్యజపానంద స్వామి గారు (శాంతి ఆశ్రమం) | 10,000/- |



| | | |
|---|---|---|
| 27. | కుమారి కంచిబొట్ల వల్లీదేవసేన గారు (హైదరాబాదు) | 3000/- |
| 28. | స్వామి లక్ష్మణానందగారు (స్కందదేశికాశ్రమం)(ఎరుకంపాలెం) | 25,000/- |
| 29. | శ్రీమతి పి.వి. రూపారాణి గారు (విశాఖపట్నం) | 5,000/- |
| 30. | శ్రీ బి.ఎస్.ఎన్ రాజు శ్రీమతి సుబద్రాదేవి గార్లు (విఖాఖపట్నం) | 10,000/- |
| 31. | శ్రీమతి సావిత్రిదేవిగారు (విశాఖపట్నం) | 5000/- |
| 32. | శ్రీ ఎమ్. రాధాకృష్ణగారు (వేళంగి) | 1,10,000/- |
| 33. | శ్రీ యార్లగడ్డ ప్రభాకర్రావు గారు శ్రీమతి విజయలక్ష్మిగారు (విఖాఖపట్నం) | 10,000/- |
| 34. | శ్రీమతి రావిపాటి రమాదేవిగారు (వేళంగి) | 50,000/- |
| 35. | శ్రీ పుప్పాల సుబ్బలక్ష్మీదేవిగారు (పెద్దాపురం) | 30,000/- |
| 36. | శ్రీమతి వాడ్రేవు శారదగారు (శాంతి ఆశ్రమం) | 50,000/- |
| 37. | శ్రీ గేదెల శ్రీనివాసరావుగారు (హైదరాబాదు) గోగ్రాసం నిమిత్తం | 10,000/- |
| 38. | శ్రీ కాజా రామచంద్రరావుగారు (గుంటూరు) | 5000/- |
| 39. | శ్రీ ఎస్. గణపతి రావుగారు (రాజమండ్రి) | 10,000/- |
| 40. | స్వామి శిద్దానంద్ గిరి గారు (దవళేశ్వరం) | 5520/- |
| 41. | శ్రీ ఇరుకు సత్యనారాయణగారు (ముంబాయి) | 5,000/- |
| 42. | శ్రీ ముళగాల వెంకట గోపాల సత్యనారాయణశర్మ గారు(బులుసుముడి) గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 43. | శ్రీ కందుకూరి వెంకట సీతారామయ్యగారు (రాజమండ్రి) | 5,000/- |
| 44. | శ్రీ సతీష్ కుమార్ గుప్తాగారు (హైదరాబాదు) | 25,000/- |
| 45. | డా॥ యెందేటి లక్ష్మిగారు (ఏలూరు) | 11,000/- |
| 46. | శ్రీమతి కర్పూరం పద్మకుమారి గారు (శాంతి ఆశ్రమం) | 10,000/- |
| 47. | ఖండవిల్లి కామేశ్వరిగారు (వేళంగి) | 1,00,000/- |
| 48. | శ్రీమతి నారపు సీతామహాలక్ష్మిగారు (విశాఖపట్నం) గరుకు స్థంభం నిమిత్తం | 10,000/- |
| 49. | శ్రీ చెన్నా ప్రగడ కేశవరావుగారు (కాకినాడ) విద్యానిధి నిమిత్తం | 1,00,000/- |
| 50. | శ్రీమతి ఉమారాణి గారు (కోటగిరి) | 5,000/- |
| 51. | శ్రీ చంద్రమ్మ గారు (ఆనందాశ్రమం) | 5001/- |

52. శ్రీమతి గరిమెళ్ళ ప్రణీత అనూషగారు (హైదరాబాదు) 3000/-
శివరాత్రి దీపారాధన నిమిత్తం
53. శ్రీ యెలుగుల శివకేశవరావుగారు (చింతలూరు) 10,000/-
గరుకు స్థంభం నిమిత్తం వీరి కుటుంబసభ్యులు

## శాశ్వత అన్నదానం

1. శ్రీ డా. తుమ్మలపల్లి అశోక్‌కుమారి గారు
మరియు తుమ్మలపల్లి మహర్షిగారు (చేబ్రోలు) 10,001/-
వీరి తండ్రిగారు శ్రీ టి. రాంబాబు గారు పుట్టినరోజు సందర్భంగా
2. శ్రీ బైపల్లి దుర్యోధన్ గారు (విశాఖపట్నం) 10,000/-
వీరి కుమార్తె శ్రీమతి కోరాడ శ్రీలక్ష్మి గారు పుట్టినరోజు సందర్భంగా
3. శ్రీ బైపల్లి ధుర్యోధన్ గారు (విశాఖపట్నం) 10,000/-
పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ గారు వారి ఆరాధన సందర్భముగా
4. శ్రీ అరిగిల వెంకట అప్పారావు గారు (పుటపర్తి) 50,000/-
శ్రీమతి అరిగిల లీలారావు గారు జ్ఞాపకార్థం
5. శ్రీమతి కొల్లి ప్రభావతి గారు (విశాఖపట్నం) 10,000/-
వీరి తల్లిగారు శ్రీమతి తొండూరు సుశీలగారు జ్ఞాపకార్థం
6. శ్రీ వెంట్రపాటి గోవిందుగారు (యానాం) 60,000/-
వీరి నానమ్మ శ్రీమతి సత్యనారాయణమ్మగారు
అమ్మమ్మ శ్రీమతి నల్లం సీతామహాలక్ష్మిగారు
తల్లి శ్రీమతి వెంట్రపాటి సత్యవతి గార్ల జ్ఞాపకార్థం
7. శ్రీ కోలమూరి శివకృష్ణగారు (కాకినాడ) 10,000/-
వీరి తల్లిగారు శ్రీమతి కోలమూరి వీరమణి
గారి పుట్టినరోజు సందర్భముగా
8. శ్రీ ఒబిలిశెట్టి అనంతలక్ష్మిగారు (కాకినాడ) 10,000/-
వీరి భర్త లక్ష్మణ గాంధిగారి పుట్టినరోజు సందర్భముగా
9. శ్రీమతి నలమిల్లి సులోచన గారు (రాజమండ్రి) 10,000/-
వీరి కుమారుడు శ్రీ నల్లిమిల్లి వికాశ్ రెడ్డి గారి
పుట్టిన రోజు సందర్భముగా



## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ. కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435 కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా మొబైల్ నంబరు 7382009962 మరియు రిసెప్షన్ నెంబరు 7815890094కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 5వ తేదీన పోస్టు చేయబడును.

సంIIర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం. 11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

## విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ నివాస ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆ దేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు Secretary S.Bheemeswara Rao, sbraodean @gmail.com తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు : State Bank of India, 11 Sansad Marg, New Delhi -110001
A/c Name : The Mission of peace - FCRA A/c No : 40127798428
Swift Code : SBININBB104

This Periodical is Registered with Registar of Newspapers, New Delhi Vide R.No. 3447/57,
Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2024-2026

# SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

1. Auto Biography of swami Omkar (2 Volumes) ................ Rs. 150/-
2. Life and Teachings of Swami Omkar ................ Rs. 10/-
3. Soham ................ Rs. 10/-
4. Cosmic Fast ................ Rs. 20/-
5. Meditation ................ Rs. 10/-
6. Om Japa ................ Rs. 10/-
7. Control of Mind ................ Rs. 30/-
8. Cosmic Flashes ................ Rs. 10/-
9. In the Hours of Silence ................ Rs. 10/-
10. The Soul of Omkar ................ Rs. 10/-
11. How I learned English ................ Rs. 10/-
12. Reincarnation of my Little Sister ................ Rs. 10/-
13. God Realization Now and Here ................ Rs. 10/-
14. Mystic Prayers and Poems ................ Rs. 20/-
15. The Divine Voice of Omkar ................ Rs. 40/-
16. Auto Biography of Omkar (Revised Edition) ................ Rs. 100/-
17. Petals of Peace ................ Rs. 20/-
18. The Story of my life and Work ................ Rs. 10/-
19. Priceless legacy of Swami Omkar ................ Rs. 10/-
20. The Four Initiations ................ Rs. 10/-
21. Musings ................ Rs. 20/-
22. Peace Prayer ................ Rs. 20/-

**THE MISSION OF PEACE**
**శ్రీ శాంతి ఆశ్రమము**
పోస్టు: శాంతి ఆశ్రమము
(వయా) శంఖవరం - 533 446
కాకినాడ జిల్లా, (ఆం.ప్ర.)
ఫోన్ : 7382009962
email: srisanthiashram@gmail.com
www: www.srisantiashram.org

Book Post

______________________

______________________

______________________

Published by MVV Satyanarayana on behalf of The Mission of Peace - Sri Santi Ashram and printed at Mohan Graphics, Kakinada - 533 001. Ph:0884-2361419 and Published at Thotapalli Hills-533 446, Ph: 73820 09962 Editor : Swamini Vinamrananda